
https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



శుక్రవారం / ఏప్రిల్ 07 / 2023

https://vijayamdaily.com

### పేదల కళ్ళలో ఆనందం నింపాలనే..

# కంటి వెలుగు

## నగరంలోని 25వ డివిజన్ నందు ఎర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నగరంలోని 25వ డివిజన్ మేదర బజార్ లోని బస్తి నందు ఎర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని మంత్రి పువ్వాడ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ముందు చూపుతో రాష్ట్రంలో 2లో..



# కోలాట బృందానికి పొంగులేటి అభినందనలు

(ఖమ్మం-విజయం న్యూస్)

అన్నవురెడ్డిపల్లిలో జరిగిన కోలాటం పోటీల్లో రాష్ట్రస్థాయి బహుమతిని తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామానికి చెందిన వెంకటాచలపతి కోలాట బృందం సాధించింది. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి బహుమతిని సాధించిన కోలాట బృందాన్ని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఓ ప్రకటనలో అభినందించారు.

**- నేడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పొంగులేటి పర్యటన**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో వర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్, రఘునాథపాలెం, చంద్రుగొండ, జూలూరుపాడు మండలాల్లోని పలు గ్రామాలను సందర్శిస్తారన్నారు. ఆయా గ్రామాల్లో జరిగే పలు శుభకార్యక్రమాలతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు. 2లో..



## రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారలని తిప్పికొట్టాలి

- అబదాన్ని నిజం చేసే పనిలో ప్రతిపక్షాలు పని చేసున్నాయి
- 10వ తరగతి పేపర్ లీకేజీలో అడ్డంగ బుక్ అయిన బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలి
- సతుపల్లిలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనాలు సన్నాహక సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య

2లో..

### నిత్య కృషీవలుడు


# ఎంపీ నామ


## నామ అంటే పేదలకు ఓ భరోసా

- నేనున్నాంటూ అభాగ్యులకు బాసట..ఆసరా
- రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ను, నామను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలి 2లో..
- మళ్ళీ కేసీఆరే సీఎం
- ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 68 మందికి మంజూరైన రూ.31,58,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు



# నిత్య కృషీవలుడు ఎంపీ నామ





**ఖమ్మం, ఏప్రిల్ 06(విజయం న్యూస్):**

నిత్య కృషీవలుడు, నిజమైన ప్రజా సేవకుడు ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం, అశ్వా రావుపేట, కొత్తగూడెం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా, భద్రాచలం, వరంగల్ కు చెందిన 68 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 31,58,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నల్లమల స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి, లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నల్లమల మాట్లాడుతూ నామ అంటేనే పేద ప్రజలకు ఓ భరోసా అన్నారు. కష్టాల్లో ఉన్న పేదలకు సాయం చేయడం నామకు భగవంతుడు ఇచ్చిన వరమన్నారు. నిత్యం పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తహతహలాడే నామ ఎంపీగా లభించడం జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. పేదలకు ఏ కష్టమొచ్చినా నేనున్నంటూ వారికి బాసటగా ఉంటూ రాజకీయాలకతీతంగా సేవలందిస్తున్నారని అన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా గ్రామ గ్రామానికి వాహనాలు పంపి, మంచినీళ్లు పంపి, ప్రజల దాహాన్ని తీర్చిన ఘనత ఒక్క నామకే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ తో ప్రత్యేకించి మాట్లాడి, పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న వారికి సాయం అందిస్తున్న నామను గుర్తు పెట్టుకుని, రానున్న ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. నామను, కేసీఆర్ ను మంచి మెజార్టీతో గెలిపించుకుంటేనే రానున్న కాలంలో మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. కేవలం 8 ఏళ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేసిన కేసీఆర్ మళ్ళీ మూడోసారి సీఎం ఖావడం ఖాయమన్నారు. రానున్న కాలంలో తెలంగాణ ఖ్యాతి ప్రపంచం నలుమూలలా విస్తరిస్తుందని నల్లమల పేర్కొన్నారు. జిల్లా టెలికాం సలహా మండలి(టీఏసీ) సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కొణిజర్ల మండల నాయకులు పోట్ల శ్రీను, కొణిజర్ల మండలం గోపవరం సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి రవి, చింతకాని మాజీ ఎంపిపి నారపోగు వెంకటేశ్వరరావు,దిశ కమిటీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మీ, గుగులోత్ కృష్ణ, బోనకల్ మండలం రావినూతల సర్పంచ్ ఉపేందర్, బోనకల్ మండల కార్మిక విభాగం అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, గుండ్రాతి మడుగు గ్రామ శాఖ అధ్యక్షులు భాగం వెంకటేశ్వరరావు, ఎంపీ క్యాంప్ ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ నాయకులు గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, మధిర నియోజకవర్గ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి తాళ్లూరి హరీష్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, బొర్రా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్పచారలని తిప్పికొట్టాలి

**సత్తుపల్లి ఏప్రిల్ 5 ( విజయం న్యూస్ )**

ప్రతి పరీక్షను విజయవంతంగా పూర్తి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలనే ఆలోచనతో, ఎంతో మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ 10 వ తరగతి పేపర్ లీకేజీలో అడ్డంగా దొరికిన బండి సంజయ్ ను కఠినంగా శిక్షించాలి అని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు,. పేపర్ల లీకేజీలకు పాల్పడుతూ తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారన్నారు. పేపర్ లీకులతో రాష్ట్రంలో బీజేపీ అరాచకాలు సృష్టిస్తుందని మండిపడ్డారు. ఇలాంటి పనులు చేస్తే ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్తారన్నారు. అబదాన్నినిజం చేసే పనిలో ప్రతిపక్షాలు పని చేసున్నాయినీ దుష్ప్రచారలని పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 2 బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను పూర్తిచేసుకుని ఈనెల 11న సత్తుపల్లి పట్టణ పరిధిలో తుమ్మూరు రామారావు వీధిలోని ఉన్న స్థలంలో ఆత్మీయ సమ్మేళనానికి , క్రమంలో నియోజకవర్గంలో పలు మండలాల్లో జరగనున్న ఆత్మీయ సమ్మేళనాల గురించి నియోజకవర్గ నాయకులతో సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన సన్నాహేక సమావేశంలో నాయకత్వానికి దిశ నిర్దేశం చేసారు. సత్తుపల్లి పట్టణంలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి పట్టణ ప్రజాప్రతినిదులు, వార్డుల అధ్యక్ష కార్యదర్సులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ అసోసియేషన్ నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటును ఉద్దేశించి మాట్లాడారు. 11 వ తారీకు నాడు జరగనున్న ఆత్మీయ సమావేశంలో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎంపీ నామ నాగేశ్వరరావు , మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు , రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఆత్మీయ సమావేశంకు ప్రతి ఒక్కరిని ఆహ్వానించాలని వివిధ అవసరాల రీత్యా పల్లెల నుండి పట్టణాలకు ప్రజలు వస్తున్న నేపథ్యంలో పట్టణాల్లో మౌలిక స్వల్పాయాలు ఏర్పాటు చేయాలని పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ ఆలోచనలతో నేడు పట్టణాల్లో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలపాలన్నారు. అభివృద్ధిని మాటల్లో చెప్పడం కాదు చేతల్లో చూపించమని చేసిన అభివృద్ధి కళ్ళల్లకి కనిపిస్తుందని అన్నారు. అభివృద్ధి భౌతిక స్వరూపాన్ని తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను, కెసిఆర్ ఆత్మీయ సందేశాన్ని, ఆత్మీయ ఆహ్వాన పత్రికలను ప్రతి ఒక్కరికి అందజేసి ఆహ్వానం పలకాలి. సత్తుపల్లి పట్టణంలో 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపపట్టాం. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించాము. అభివృద్ధిలో భాగంగా వంద పడకల ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణం, టూరిజం స్పాట్గా సత్తుపల్లి పట్టణ శివారు చెరువును, సుందరంగా పాఠకుల కొరకు లైబ్రరీ, బండి శోభనాచలం కళాశాల భవన నిర్మాణం, వాకర్స్ కొరకు అర్బన్ పార్కు, మానసిగా వికాసానికి జేవియర్ పార్క్ పురోగతి, పండుగలలో సౌకర్యంగా తామర చెరువు వద్ద బతకమ్మ ఘాట్, ఆడిటోరియం, వైకుంఠధామం, కర్మల భవనం వంటి చేసినా, చేస్తున్న ప్రతి ఒక్క అభివృద్ధి పనిని ప్రతి ఇంటికి తెలిపి ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలకాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కో కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, జడ్పిటిసి సభ్యులు రామారావు, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య, శీలపురెడ్డి రెడ్డి హరికృష్ణ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్థ రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకం రాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల కళ్ళలో ఆనందం నింపాలనే.. కంటి వెలుగు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమాన్ని మొదటి విడత ప్రారంభించి అనేకమందికి కంటి అద్దాలను అందించారని, తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టి పేదల కంట్లో వెలుగులు నింపారని అన్నారు. ప్రజలు ఎవరూ కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలను నిర్వహించి అద్దాలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేయోర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్, మదురి ప్రసాద్, డీఎంఅండ్ హెచ్ఓ మాలతి, తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద హై ఆలర్ట్

**అశ్వాపురం ఏప్రిల్ 6 (విజయం న్యూస్)**

భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు, అశ్వాపురం ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు గురువారం పగడ్బందీగాబందోబస్తు నిర్వహించారు. వరుసగా పేపరు బయటకు రావడంతో ప్రతి పరీక్ష కేంద్రంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది ని నియమించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ లను అనుమతించకుండా ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. మల్లెల మడుగు పరీక్ష కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు గైరహాజరు కావడం పట్ల అశ్వాపురం సిఐ సిహెచ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్సై సముద్రాల జితేందర్ గైర్హాజరైన విద్యార్థుల వివరాలను హారా తీశారు.



## మౌళిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం మంజూరైన సీఎస్ఆర్ నిధులు..

### రూ.2.40 కోట్ల విలువైన చెక్కును కలెక్టర్ కు అందజేసిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో గతంలో రూ. 2 కొట్లు కేటాయించి పలు అభివృద్ధి పనులు కేటాయించడం జరిగింది. ఆయా నిధులతో అనేక పనులు, డొంక రోడ్లు ఎర్పాటు చేసుకోవడం జరిగింది. మండలంలో మిగిలి ఉన్న డొంక రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం మండల రైతుల అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపించి ట్రాన్స్కో శాఖ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 2.40 కోట్లు మంజురు చేయించారు. ఆయా విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ వీ.పి గౌతమ్ కి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గురువారం స్వయంగా అందజేశారు.రైతుల విజ్ఞప్తి మేరకు మంజూరైన ఆయా నిధులు మండలంలోని అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు.

# కరోనా బారిన పడకుండా ప్రజలందరూ మాస్కు ధరించాలి

## - మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా



(చంద్రుగొండ-విజయం న్యూస్)

దేశవ్యాప్తంగా కరోనా కేసులు వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముందస్తు చర్యల్లో భాగంగా మాస్కులు ధరించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా అన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ... వేసవికాలంలో వచ్చిన తుఫాన్ల కారణంగా వాతావరణంలో పెను మార్పులు సంభవించాయన్నారు. అలాగే దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు సంఖ్య అధికంగా నమోదు కావడంతో ప్రజలందరూ ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఒక్కరు మాస్కులు, ధరించాలన్నారు. ముఖ్యంగా సామాజిక దూరం వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎవరికైనా దగ్గు, జలుబు, జ్వరం, మూడు రోజులకు మించి ఉన్నట్లయితే వెంటనే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టరును సంప్రదించాలన్నారు. అలాగే వేసవిలో దృష్ట్యా ప్రజలందరూ ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఇమామ్ గారు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు శంకరమ్మ, అనితా, ఫార్మా సిస్టర్ లక్ష్మి, హెచ్ విలు చంద్రకళ, పద్మ, ఎల్ టి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పోరు యాత్ర గోడ పత్రికల ఆవిష్కరణ

(కూసుమంచి-విజయం న్యూస్)

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి నిర్వహించబోయే ప్రజా పోరు యాత్ర గోడపత్రికలను కూసుమంచి మండల సమితి ఆధ్వర్యంలో గురువారం కూసుమంచి మండల పరిధిలోని గైగోళ్ళపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికై చేపడుతున్న యాత్రను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భూకియా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, మండల కార్యవర్గ సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లి వెంకటేశ్వర్లు, తురక శ్రీను, అల్లి పెద్ద లింగయ్య, అక్కి శ్రీను, జిల్లా రామచంద్రు, తురక మధు, అల్లి యాదగిరి, ఎలుగురెడ్డి నరేష్ రెడ్డి, కోర్టల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడను కలిసిన ఖమ్మం బార్ అసోసియేషన్ నూతన కమిటీ

## - నూతన కమిటీని శాలువాకప్పి సత్కరించిన మంత్రి పువ్వాడ



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దిశాల కృష్ణారావు, ఉపాధ్యక్షుడు మాదిరాజు, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి బసవయ్య, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ విజయ రాఘవ, స్పోర్ట్స్ సెక్రటరీ రావుల వెంకట్, లేడీ రిప్రజెంటేటివ్ కేవీపీ లక్ష్మి, ఈసీ మెంబర్ సింగం జనార్ధన్ లను శాలువాతో సత్కరించారు. ఖమ్మం లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుందని, బీ పార్టీ తలపెట్టిన ఏ ఉద్యమమైనా ముందుండి నడిపించేది లీగల్ సెల్ విభాగమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రత్యర్థులు ఎవరైనా వారి కుతంత్రాలను తిప్పికొట్టాలని, తొండి మాటలకు, తొండి చేష్టలను ఎదుర్కొని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ని గెలిపించుకుని ప్రత్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. అనంతరం న్యాయవాదులు బీఆర్ఎస్ లీగల్ సెల్ లో చేరారు. వారికి మంత్రి పువ్వాడ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దిరిశాల కృష్ణారావు, మన్నేపల్లి బసవయ్య, మేకల సుగుణ రావు, కొత్త వెంకటేశ్వరరావు, బిచ్చల తిరుమలరావు, పసుపులేటి శ్రీనివాస్, పొట్ల శ్రీకాంత్, బెల్లం ప్రతాప్, ఇర్షాద్, ఇమ్మడి లక్ష్మీనారాయణ, సింగం జనార్ధన్ గౌడ్, బత్తుల బసవ పున్నయ్య తదితరులు ఉన్నారు.



# మధిరలో కేకేడీ ఉచిత అంబులెన్స్

## మధిరనియోజకవర్గ ప్రజలు సౌకర్యం కోసమే ఏర్పాటు: కేకేడీ

(మధిర-విజయం న్యూస్)

మధిర నియోజకవర్గ ప్రాంత ప్రజలకు కే కే డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు వాటిలో భాగంగా కరోనా కష్టకాలంలో కరోనా నియంత్రించుటకు కరోనా మందులు కిట్టు మరియు నిత్యవసర సరుకులను నియోజకవర్గ ప్రాంత ప్రజలకు అందించారు మరియు రంజాన్ తోఫా క్రిస్మస్ సంక్రాంతి కానుకలు అందజేశారు కటిక పేదవారికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి గొప్ప మానవతా భావంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు వాటిలో భాగంగా ఉచితంగా మధిర నియోజకవర్గ ప్రాంత ప్రజలకు అంబులెన్స్ సౌకర్యాన్ని చేపట్టారు. ఆర్కే (ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం అధినేత దోర్నాల రామకృష్ణ) ద్వారా ఈ అంబులెన్స్ సేవలను నియోజకవర్గ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా వైయస్సార్ టిపి మధిర నియోజకవర్గ ఇన్చార్జి దొంతమాల కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అంబులెన్స్ సేవలు కొరకు కాంటాక్ట్ నెంబర్ : 7702649709

# బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తల్లాడ ఏప్రిల్ 06 (విజయం న్యూస్)



బిజెపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తల్లాడ లో పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ కార్యకర్తలకు నాయకులకు భాజపా మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాడు జనసంఘ నుండి భారతీయ జనతా పార్టీగా పరివర్తన చెందిందని తెలిపారు, ఎందరో మహానుభావుల త్యాగాల కృషి ఫలితంగా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిష్కరించబడిన పార్టీ బిజెపి అని అన్నారు.ఎందరో దేశానికి సేవలు అందించే మహెూన్నతమైన నాయకత్వాన్ని అందించిన ఘనత బిజెపి దే అని అన్నారు అలాంటి వారే నేటి మన ప్రధాని నరేంద్ర మోడీ వారి పాలనలో దేశంలో అవినీతి మచ్చ లేకుండా కొనసాగుతున్న పరిస్థితి మన ప్రజలందరూకూ తెలిసిన విషయమే అని తెలిపారు ఇలాంటి పార్టీలో మనమంతా సభ్యులుగా ఉండటం మన పూర్వజన్మ సుకృతంబఅని దేశనీకి సేవ చేసే సైనికులం మనం అని కొనియాడారు. దేశప్రజలలో నమ్మకం కలిగించిన ప్రభుత్వం మన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వమే అని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు మండల ప్రధాన కార్యదర్శి గాదే కృష్ణారావు,మండల దళిత మోర్చా అధ్యక్షులు గొల్లమందల నరేష్ కృష్ణ, నాయకులు చౌడా నాగేశ్వరరావు వెంకట రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8,9న "యువశక్తి - యంగ్ లీడర్స్" వర్క్ షాప్

## యువతి,యువకులు ఉపయోగించుకోని జయప్రదం చేయాలని కోరిన జిఎస్ఆర్ ట్రస్ట్ కో ఆర్డినేటర్:మోదుగు జోగారావు

కొత్తగూడెం-విజయం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియం,ప్రగతి మైదానం,ప్రభుత్వ డిగ్రి కాలేజీ గ్రౌండ్, సెంట్రల్ పార్క్ లలో యువతి, యువకులకు మార్నింగ్ వాకింగ్‌లో కలుస్తూ... డా.జి.యస్.అర్.ట్రస్ట్ ఆధ్వర్యంలో 8,9 తేదీలలో ఏర్పాటు చేసిన యుంగ్ లీడర్స్ వర్క్ షాప్ లో యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ, నేటి సమాజంలోని యువతి,యువకులు సన్మార్గంలో ఎలా ప్రయాణించాలి, మీరు ఉన్న ప్రాంతంలో మంచి నాయకులుగా ఎలా గుర్తించబడాలి, మంచి పౌరులుగా ఎలా మెలగాలి, మీ సత్తాను మీరు గుర్తించే వారీగా, పరులకు మంచి మార్గం చూపించే నాయకులుగా ఎలా ఎదగాలి...అనే విషయాలు ఈ వర్క్ షాప్ ద్వారా తెలుసుకొనవచ్చు.. అని తెలియజేస్తూ...కరపత్రాలు పంచుతూ ఎలా రిజిస్టర్ చేసుకోవాలో వివరిస్తూ... రిజిస్ట్రేషన్ చేపిస్తున్న ట్రస్ట్ కో ఆర్డనేటర్ మోదుగు జోగారావు, ట్రస్ట్ సభ్యులు ఉజ్జివ్ రావు..



# హెూంగార్డ్ ఆఫీసర్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

(ఖమ్మం-విజయం న్యూస్)

జిల్లాలోని హెూంగార్డు ఆఫీసర్స్ ఐదుగురు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్.అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోన హెూంగార్డులకు మంజూరైన మెడికల్ బిల్లులు, అదేవిధంగా విధి నిర్వహణలో భాగంగా మరణించిన హెూంగార్డు బాధిత కుటుంబాలకు నగదు చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బాధితులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం , హెూంగార్డు అసోసియేషన్ పాల్గొన్నారు.



ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



## తెలంగాణ గ్రామీణ వైద్యుల మహాసభలో పాల్గొన్న డాక్టర్ మట్టా రాగమయి..

**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్):**

సత్తుపల్లి పట్టణం పరిధిలోని కళా భారతి పంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలో ముఖ్య అతిధిగా పాల్గొన,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఈ కార్యక్రమంలో ప్రముఖులు రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు సలీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు,చల్లారి వెంకటేశ్వరరావు, రుద్ర గౌతమ్, భాస్కరరెడ్డి, రవి, గ్రామీణ వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పువ్వాడను కలిసిన ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లాకు కేటాయించిన ఐపీఎస్ ట్రైనీ ఆఫీసర్ అవినాష్ కుమార్ గురువారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని తన క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. శిక్షణ సమయంలో క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, వారికి అందించాల్సిన న్యాయం సకాలంలో జరిగేలా చూడాలని కోరారు. వారి వెంట నగర ఎసిపి గణేష్ ఉన్నారు.

## షేక్ సైదులుకు ఘన నివాళులు మట్టా దయానంద్

**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్):**

సత్తుపల్లి పట్టణం-నేతాజీ రోడ్డుకు చెందిన షేక్ సైదులు, మృతి చెందగా,వారి పార్థివదేహానికి నివాళిర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని,తెలియజేసినారు,ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,..ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు,మహమ్మద్ కమల్ పాషా,ఇషు, మదర్ పాల్గొన్నారు.



# ఢిల్లీలో తిరంగా మార్చ్

- కదం తొక్కిన బీఆర్ఎస్ ఎంపీలు
- జాతీయ జెండా చేత పట్టుకొని, ర్యాలీలో నినాదాలతో హోరెత్తించిన నామ నాగేశ్వరరావు, పార్టీ ఎంపీలు
- అదానీ అంశంపై జేపీసీ వేయకుండానే పార్లమెంట్ సమావేశాలను ముగించారు
- బీఆర్ఎస్ ఎంపీలు చేసిన ఆందోళనను యావత్ దేశ ప్రజలు గుర్తించారు... కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం ఖాయం
- అదానీ ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేసింది
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 06(విజయం న్యూస్):**

పార్లమెంట్ నిరవధిక వాయిదా అనంతరం న్యూఢిల్లీలో గురువారం బీఆర్ఎస్ ,విపక్ష, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పెద్ద ఎత్తున కదం తొక్కి నిర్వహించిన తిరంగా మార్చ్ కు అనూహ్య స్పందన లభించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరి రోజు కావడంతో బీఆర్ఎస్ ఎంపీలు పార్టీ లోక్ సభ పక్షనాయకులు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో జాతీయ జెండాలు చేత పట్టుకుని విజయ్ చౌక్ వరకు నిర్వహించిన తిరంగా మార్చ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ అదానీ అంశంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వర రావు మాట్లాడుతూ అదానీ ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు. ఇన్ని రోజులూ వాయిదాలతోనే సమావేశాలను సరిపెట్టారని , ఎంతో ప్రాధాన్యం ఉన్న ఆదానీ అంశాన్ని చర్చించకుండా బీఆర్ ఎస్ ఎంపీల గొంతు నొక్కారని అన్నారు. తప్పు చేసింది కనుకనే అదానీ అంశంపై జేపీసీ వేయకుండా కేంద్ర ప్రభుత్వం పారి పోయిందన్నారు.



వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలనే ఉద్దేశంతోనే పార్లమెంట్ ను స్తంభింప జేశామని పేర్కొన్నారు. ఎంతో ప్రాధాన్యం ఉన్న బడ్జెట్ పై చర్చించకుండానేఆమోదించారని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీఆర్ఎస్ ఎంపీలు చేసిన ఆందోళనను, తాపత్ర్యాన్ని యావత్ దేశ ప్రజలు గుర్తించా రని, రానున్నకాలంలో కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని నామ నాగేశ్వర రావు అన్నారు. ఈకార్యక్ర మంలో బీఆర్ఎస్ ఎంపీలంతా పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అశ్వాపురం, ఏప్రిల్ 6 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం లో గురువారం భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొండికుంట గ్రామంలో బిజెపి రాష్ట్ర ఐకార్ అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు పార్లమెంట్ సీట్లతో మొదలైన బిజెపి ప్రస్థానం నేడు దేశంలో అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించి ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా దేశాభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకువచ్చి పేదల, మధ్యతరగతి వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువచ్చిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంతృత్వ అవినీతి పాలనపై ప్రతి ఒక్క కార్యకర్త పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సురకంటి లింగారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, బలబద్ర రామకృష్ణ, మండల కార్యదర్శి కోలా భాస్కర్, బంధ్ల నాగేశ్వరరావు, ఉమ్మా సుధాకర్ రెడ్డి, సురకంటి మల్లారెడ్డి, మాదిరెడ్డి వెంకటరెడ్డి, కమటం రంగన్న, పాటి వెంకట్ రెడ్డి, భూక్య రమేష్, కొండ బత్తుల మార్కండేయులు, మేడిపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 6(విజయం న్యూస్):**

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నగరంలోని నయాబజార్ హైస్కూల్, రిక్కా బజార్ హైస్కూల్, ఖాజీపుర ప్రభుత్వ హైస్కూల్, రాజేంద్రనగర్ ప్రభుత్వ హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న సరళిని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డిఇఓ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. ప్రహరీ గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మద్యం మత్తులో..
# వైద్య సిబ్బందిపై బూతు పురాణం




- ఆకతాయిల నోటి దురుసు
- చికిత్స నిర్లక్ష్యం పేరుతో నిందలు
- తరచూ వివాదాలతో ప్రభుత్వ దవఖాన
- పోలీసుల నిర్లక్షమే దోస్తులపై ఫిర్యాదు

**ములుగు/నూగురు వెంకటాపురం/మార్చి 6 (విజయం న్యూస్):**

వెంకటాపురం ప్రభుత్వ దవఖాన వివాదాలకు నిలయంగా మారుతుంది. వైద్య సిబ్బంది సేవలను తప్పుపడుతూ ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. వారి తప్పులను సమర్థించుకుంటూ ఎదుటివారిని దూషిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వైద్య సిబ్బందిపై కర్ర పెత్తనం చేసేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఓ యువకుడు మద్యం మత్తులో సిబ్బందిపై చేసిన బూతు పురాణం ఆలస్యంగా వెలుగు చూసింది. దోస్తులందరూ కలిసి మద్యం సేవించారు. ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో స్నేహితుడికి స్వల్ప గాయాలు తగలగా చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసే క్రమంలో ఓ నర్సు ఇంజక్షన్ చేస్తుండగా ఆ యువకుడు చెలరేగిపోయి అసభ్యకర పదజాలంతో సిబ్బందిపై, వైద్యాధికారిపై బూతు పురాణం గుప్పించాడని సమాచారం. అడ్డొచ్చిన స్నేహితులను దుయ్యబడుతూ వీరంగం చేశాడట. అంతటితో ఆగకుండా స్నేహితులను బదనం చేసే విధంగా వెంకటాపురం ఠానా లో ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. స్నేహితులపై పెట్టిన కేసు వాపస్ తీసుకోవాలంటే 1లక్ష రూపాయల జరిమానా చెల్లించాలని డిమాండ్ చేశాడట. దోస్తనానికి లక్ష రూపాయలు వెలగట్టడంతో హుటా హుటిన స్నేహితులందరూ వైద్య సిబ్బందిని ఆశ్రయించినట్లు సమాచారం. వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో తర్జనభర్జన అవుతున్నట్లు తెలుస్తుంది. వారి దోస్తనంలో ఒకరి వల్ల అగ్గి రాజుకోవడంతో కుటుంబ సభ్యులు వారిని రక్షించుకునేందుకు పలువురిని ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.

**ఆకతాయిల నోటి దురుసు:**

ఈ మధ్యకాలంలో తరుసుగా వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో వివాదాలు నెలకొంటున్నాయి. ఎవరో ఒకరు.. ఏదో ఒక సమయంలో సిబ్బందిపై పెత్తనం చేస్తున్నారు. పలు మాధ్యమాలలో గుర్తించబడ్డ వ్యక్తుల మంటూ దురుసుగా ప్రవర్తిస్తుండడంతో ఆసుపత్రి సిబ్బంది వారిలో వారే మదన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వ్యక్తులతో వచ్చి హడావుడి చేస్తూ, చికిత్స త్వరగా చేయాలంటూ నిందిస్తూ చికిత్సకు ఆటంకాన్ని కలిగిస్తున్నారట. చికిత్స చేస్తున్నప్పుడు ఇబ్బంది పెట్టకండని సిబ్బంది అంటే మీ చదువు ఏంటి? మీ స్థాయి ఏంటి? అంటూ కింది స్థాయి సిబ్బంది పై విరుసుకు పడుతున్నారట. చికిత్స నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆకతాయిలు వైద్య సిబ్బందిని నిందించడాన్ని పలువురు తప్పు పడుతున్నారు.

**పోలీసుల నిర్లక్ష్యమే దోస్తులపై ఫిర్యాదు:**

గతంలో ఒకసారి ఇదే తరహాలో కొందరు ఆకతాయిలు సిబ్బందిని దూషించగా పోలీసులు జోక్యం చేసుకొని సమస్యను సర్దుబాటు చేసినట్లు పలువురు చెప్పుకొస్తున్నారు. కానీ మద్యం మత్తులో యువకుడు వీరంగం సృష్టిస్తుండగా పోలీసులకు ఆసుపత్రి సిబ్బంది సమాచారం ఇవ్వగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు కథనాలు వినిపిస్తున్నాయి. దవఖానాలో లొల్లి ఎప్పుడు ఉండేదే అనుకున్నారో ఏమో? సమస్య పరిష్కారం దిశగా ఆసక్తి చూపలేదనుకుంట. ఆ యువకుడిని తన స్నేహితులు ఆస్పత్రికి తీసుకువచ్చినప్పటికీ రోడ్డు వద్దనే విడిచి వెళ్లారంటూ పోలీసులను తప్పు ద్రోవ పట్టించే విధంగా ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఏదేమైనాప్పటికీ వైద్య సిబ్బంది సమాచారం ఇచ్చినప్పుడు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి ఉంటే ఈ తతంగ మంతా జరిగి ఉండేది కాదని నెటిజన్లు వాపోతున్నారు.



# కంటి వెలుగు దేశానికి ఆదర్శం మున్సిపల్ చైర్మన్ మహేష్

**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్ ) :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాట్లాడుతూ, కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుతో ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుందని, తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శమని, అందులో కంటి వెలుగు ఒకటిఅందులో కంటి వెలుగు ఒకటి అన్నారు, కావున ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె సుజాత వార్డు కౌన్సిలర్ చాంద్ పాషా కోఆప్షన్ సభ్యులు తడికమళ్ల ప్రకాష్, బి ఆర్ ఎస్ నాయకులు నడ్డి ఆనందరావు , చిల్లగుండ్ల వెంకటేశ్వరరావు, మదీనా పాషా, డాక్టర్ రూత్ కుమార్, రమాదేవి, రేణుక ,ఏఎన్ఎం, మిరియమ్మ కృష్ణవేణి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**- 178 మందికి గాను రూ.1.78 కొట్లు.. నేటి వరకు 8106 చెక్కులకు గాను 76.13 కోట్ల పంపిణీ చేయడమైంది.**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మంజూరైన 178 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 1.78కోట్ల రూపాయల విలువగల చెక్కులను వీడీవోస్' కాలనిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. గురువారం ఒకే సారి 178 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం జరిగిందని, నేటి వరకు 8106 చెక్కులకు గాను 76.13 కోట్ల రూపాయలు అందజేయడం గర్వంగా ఉందన్నారు. ఇంత భారీ మొత్తం లో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈకార్యక్రమంలో మేయోర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఆర్డీవో రవీంద్రనాథ్, కార్పొరేటర్లు, రెవెన్యూ అధికారులు సిబ్బంది ఉన్నారు.



# ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయండి

**ఏన్కూర్, ఏప్రిల్ 6 (విజయం న్యూస్)**

దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిజెపి హఠావో,దేశ కో బచావో నినాదంతో దేశ,రాష్ట్ర వ్యాప్త పోరుయాత్రలో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14 నుండి 21 వరకు జరిగే పోరు యాత్ర 14,15 తేదీల్లో ఏన్కూర్ లో యాత్ర జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ కార్యకర్తలను కోరారు.ఈ పోస్టల ఆవిష్కరణలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రరావు,ఏన్కూర్ శాఖ కార్యదర్శి మాధినేని వెంకన్న,మండల కార్యవర్గ సభ్యులు మంకెన కృష్ణ,బోగినబోయిన నాగే శ్వరరావు, తాళ్లూరి రమణ, నాయకులు బసవయ్య, సత్యం, అరుణ్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో లో బండి సంజయ్ పై ఫిర్యాదు

**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్ ):**



పది నెలల నుంచి కష్టపడి చదివిన తమ పిల్లలు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న తరుణంలో 10 పరీక్ష పత్రాల లీకేజీ చేసి తమ బిడ్డల జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కఠిన శిక్షలు అమలుచేసి తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు పత్రాన్ని సీఐ కరుణాకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, గత రెండు రోజులుగా సోషల్ మీడియా, పలు వార్త పత్రికలు, చానళ్ళలో వస్తున్న పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజీ వార్తలు పై విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పరీక్షలు రద్దవుతాయా లేక పరీక్షలు యధావిధిగా జరుగుతాయా, ప్రశ్నాపత్రాల లీకేజీ ఉంగరావృత్తం అవుతుందా అంటూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, గత రెండు సంవత్సరాలుగా కరోనా తో విద్యార్థులు తీవ్రంగా సంవత్సరాన్ని నష్టపోయారని, అంతా సాఫీగా సాగుతున్న సమయంలో ఇప్పుడు ప్రశ్నాపత్రాల లీకులతో అటు మా పిల్లలే కాకుండా తాము కూడా తీవ్ర మానసిక వేదనకు లోనవుతున్నామని తక్షణమే పేపర్ లీకేజీ బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మరో మారు ఇటువంటివి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చూడాలని సత్తుపల్లి సిఐ కి ఫిర్యాదులో తాము కూడా తీవ్ర మానసిక వేదనకు లోనవుతున్నామని తక్షణమే పేపర్ లీకేజీ బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, సత్తుపల్లి సిఐ కి ఫిర్యాదును అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రాజేశ్వరి, మదీనా పాషా, శ్రీనివాసరావు, బి చెన్నారావు, కె చెన్నారావు, ఇమామ్, వెంకటేశ్వరరావు ,పాషా మియా, బాలకృష్ణ ,రహీం తదితరులున్నారు.